క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యుత్ వైర్లు మరమ్మతుల దృష్ట్యా సూర్యారావుపేట సెక్షన్ చుట్టుగుంట సబ్ స్టేషన్ 11 కేవీ సీతారామపురం ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజినీర్ బీవీ సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాలాంధ్ర ప్రెస్, విశాలాంధ్ర ప్రెస్ రోడ్డు, బోయపాటి వారి వీధి, శ్రీనివాసరావు వీధి, నేతాజీ వీధి, బారిస్టర్ వారి వీధి, బంకపల్లి వారి వీధి, పాపయ్య వీధి, కడియాల వారి వీధి, బెల్లపు శోభనాద్రి వీధి, చలసాని వెంకట కృష్ణయ్య వీధి, కోవెలమూడి వారి వీధి, ఎంజీ నాయుడు హాస్పిటల్ ఏరియా, దాసరి వారి వీధి తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. వినియోగదారులు గమనించి తమ సిబ్బందికి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

10న సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడు శ్రీషిర్డీ సాయిబాబా మందిరం ఆలయకమిటీ ఆధ్వర్యాన వచ్చేనెల 10వ తేదీ ఆదివారం లోక కల్యాణార్థం నున్న మామిడి తోటలో కార్తిక వన సమారాధన నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వన సమారాధనలో స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలు ఏర్పాటు చేశామన్నారు. ఆసక్తి కలిగిన భక్తులు ఆలయంలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

3 న ఘంటసాల సినీ పాటల పోటీలు

విజయవాడ కల్చరల్: శ్రీధర్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో గాంధీనగర్ కొత్తా పూర్ణానందం కళావేదికపై డిశంబరు 3 వ తేదీన ఘంటసాల వెంకటేశ్వరరావు సినీ పాటల పోటీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు గెద్దం మంగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు జరుగుతాయని, విజేతలకు నగదు బహుమతి అందజేస్తామన్నారు. ఘంటసాల పాటలు మాత్రమే పాడాలని ఏ విధమైన ప్రవేశ రుసుము లేదని, వివరాలకు 833 192 7473 లో సంప్రదించాలన్నారు.

10న క్షత్రియ వన సమారాధన

మధురానగర్(విజయవాడసెంట్రల్): వచ్చే నెల 10వ తేదీ ఆదివారం క్షత్రియ సేవాసంఘం ఆధ్వర్యాన క్షత్రియ కుటుంబ వన సమారాధన నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాగి నరసింహ రాజు, ఉద్దరాజు విజయరామరాజు తెలిపారు. స్థానిక అయోధ్యనగర్ అడ్డేపల్లి వెంకట సుబ్బరాజు క్షత్రియ భవన్‌లో మంగళవారం క్షత్రియ కుటుంబ వన సమారాధన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తూరు తాడేపల్లిలోని పిన్నంరాజు సత్యనారాయణరాజు మామిడి తోటలో క్షత్రియ కుటుంబ వన సమారాధన ఏర్పాటు చేశామన్నారు. వన సమారాధన కార్యక్రమంలో భాగంగా 25 మంది డాక్టర్లకు సత్కారం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీవీఎస్ రామలింగరాజు, పి.అప్పలరాజు, ఎస్.వరప్రసాదరాజు, కె.రామకృష్ణంరాజు, కె.శ్రీధర్ వర్మ, డీజేపీఎస్ రాజు, పి.అయోధ్యరామరాజు పాల్గొన్నారు.

మానవ జీవనంపై భౌతిక శాస్త్ర ప్రభావం

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం డి.పి. సోమయాజి మెమోరియల్ ట్రస్ట్, భౌతిక శాస్త్రం -ఎలక్ట్రానిక్స్ శాఖ ఆధ్వర్యాన ' పుట్టుక నుంచి మరణం వరకు భౌతిక శాస్త్ర ప్రభావం' అనే అంశంపై అతిథి ఉపన్యాసం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విన్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశ్విన్ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వైద్య శాస్త్రంలో భౌతిక శాస్త్రంకు సంబంధించి వివిధ వైద్య పరికరాలు, పనిచేసే సూత్రం వాటి ఉపయోగం గురించి వివరించారు. భౌతిక శాస్త్రం చదవడం ద్వారా వచ్చే ఉపాధి అవకాశాలను తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.శైలజ, ట్రస్ట్ కన్వీనర్ కాశీ ప్రసాద్, డాక్టర్ ఆర్.కామేశ్వరి, సమన్వయ కర్త డాక్టర్ జె.నాగేశ్వరరావు మాట్లాడారు.

దారి దోపిడీ కేసులో నిందితునికి ఆరునెలలు జైలు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): దారి దోపిడీ కేసులో నిందితునికి ఆరు నెలలు జైలుశిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ రెండవ అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఏబీ అప్పారావు మంగళవారం తీర్పు వెల్లడించారు. వివరాల ప్రకారం నగరంలోని కృష్ణలంక ప్రాంతానికి చెందిన వ్యక్తి ఈ ఏడాది మే 5వ తేదీ తెల్లవారుజామున రాణిగారితోట సాయిబాబా గుడి సమీపంలో వాకింగ్ చేస్తుండగా అదే ప్రాంతానికి చెందిన లంకలపల్లి సాయి కిరణ్ అలియాస్ దొంగ సాయి(22) మరో మైనర్‌తో కలసి వాకింగ్ చేస్తున్న వ్యక్తి వద్దకు వెళ్లి అతని సెల్‌ఫోన్ ఇవ్వాలని అడిగారు. అతను నిరాకరించడంతో చేతిలోని కట్టర్‌తో ఛాతీ కింది భాగంలో పొడిచి సెల్‌ఫోన్ లాక్కుని పరారయ్యారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో దాడికి పాల్పడిన సాయికిరణ్‌ను అదుపులోకి తీసుకుని అతను ఇచ్చిన సమాచారంతో మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం వారిని న్యాయస్థానంలో హాజరుపర్చగా మైనర్‌ను జువైనల్ హోంకు తరలించారు. నిందితుడిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు ఇచ్చారు.

జగనన్నతోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

- సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఏపీ
- ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు
- ఉత్సాహ వాతావరణంలో 'వై ఏపీ నీడ్స్ జగన్'



డివిజన్‌లో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): జగనన్నతోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, దేశంలోనే సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలిచిందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 31వ డివిజన్ పసుపుతోట 206 వ వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యంతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఘన నివాళులు అర్పించి, పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయం వద్ద సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ 2014-19, 2019-24 మధ్య పాలనలో చోటుచేసుకున్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లబొల్లి హామీలిచ్చి అధికారంలోకి రాగానే మేనిఫెస్టోను మాయం చేసిందని గుర్తుచేశారు. కానీ నేడు అందుకు భిన్నంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నూరు శాతం అమలు చేయడంతో ధైర్యంగా ప్రజల్లోకి వెళుతున్నట్లు వెల్లడించారు. సెంట్రల్ నియోజకవర్గంలో 206 వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో డీబీటీ ద్వారా 4 కోట్ల 59 లక్షల 66 వేల 286 రూపాయల లబ్ధి చేకూర్చగా, నాన్ డీబీటీ ద్వారా 3 కోట్ల 48 లక్షల 59 వేల 224 రూపాయలు మేలు కలిగించినట్లు వెల్లడించారు. మొత్తంగా 8 కోట్ల 8 లక్షల 25 వేల 510 రూపాయల లబ్ధి కలిగించినట్లు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు టి.మురళీకృష్ణంరాజు, కంభం కొండలరావు, ఎం.వెంకటేశ్వరరావు, డాక్టర్ పిల్లి జయకృష్ణ వార్డు సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

26వ డివిజన్‌లో...

26 వ డివిజన్ 28 వ వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, డివిజన్ ఇన్‌చార్జి అంగిరేకుల నాగేశ్వరరావు, కోఆర్డినేటర్ కోలా నాగాంజనేయులు పాల్గొన్నారు. 28 వ వార్డు సచివాలయ పరిధిలో గత నాలుగున్నరేళ్లలో డీబీటీ ద్వారా 7 కోట్ల 28 లక్షల 36 వేల 438 రూపాయల మేలు చేకూర్చగా.. నాన్ డీబీటీ ద్వారా 2 కోట్ల 4 లక్షల 26 వేల 171 రూపాయలు.. మొత్తంగా 9 కోట్ల 32 లక్షల 62 వేల 609 రూపాయల లబ్ధి చేకూర్చినట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, వార్డు సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నవయుగ వైతాళికుడు జ్యోతీరావు పూలే



జ్యోతీరావు పూలేకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైఎస్సార్ సీపీ నాయకులు



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బెజ్జం రవికుమార్, నాగుల్‌మీరా

ఎమ్మెల్యే మల్లాది విష్ణు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): దేశంలో అక్షర జ్యోతిని వెలిగించిన మహనీయుడు మహాత్మా జ్యోతీరావు పూలే అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. పూలే వర్ధంతిని పురస్కరించుకుని తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పాటుపడిన దీనజన బాంధవుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా వర్గాల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణీ మూర్తి, పరసా శ్రీను, కృష్ణమోహన్, కొప్పవరపు మారుతీ, విక్రమ్ నాగ, ఆర్ఎస్ నాయుడు, లంకా బాబు తదితరులు పాల్గొన్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద ఉన్న జ్యోతీరావు పూలే విగ్రహం వద్ద మాజీ వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ నాగుల్‌మీరా ఆధ్వర్యంలో జ్యోతీరావు పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ నగర ప్రధాన కార్యదర్శి బెజ్జం రవికుమార్ విచ్చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోలిమెట్ల శరత్‌బాబు, సెంట్రల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గుడిసె శ్యామ్, శివకోటి మధు, ఎస్సీ సెల్ నాయకులు బత్తుల సుబ్బారావు, బెనర్జీ, సురేష్ బాబు, ప్రసాద్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ పీటీడీ(ఆర్టీసీ) బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్పీ శేషగిరిరావు జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు ఏపీఎస్ఎన్ ప్రసాద్, ఎం.మోజెస్, జి.ఆంజనేయులు, బి.శ్రీనివాస్, పి.వెంకటేశ్వరరావు, టి.పూర్ణయ్య, ఎస్.యశోద, దుర్గ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతీరావు పూలేకు ఘన నివాళి

పాయకాపురం(విజయవాడరూరల్): పేద బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి మహాత్మ జ్యోతీరావు పూలే అని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి తోట శ్రీనివాసరావు అన్నారు. 61వ డివిజన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మహాత్మ జ్యోతీరావు పూలే వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజానీకానికి ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు చేసిన నవయుగ వైతాళికుడన్నారు. జ్యోతీరావు పూలే బాటలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 60 శాతం పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. తొలుత జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు బల్లం కిషోర్, కాకర్ల పూరి, కుమార్, సూర్య, ఎస్‌కే సుభానీ, ఎం.కోటికోల పవన్‌కుమార్, ఫణికుమార్ పాల్గొన్నారు..

జ్యోతీరావు పూలే ఆశయసాధనకు కృషి



మధురానగర్(విజయవాడసెంట్రల్): బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతీరావు పూలే ఆశయ సాధనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి అన్నారు. సత్యనారాయణపురం భగత్‌సింగ్ రోడ్డులోని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయంలో మంగళవారం మహాత్మ జ్యోతీరావు పూలే వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 61వ డివిజన్ అధ్యక్షుడు బల్లం కిషోర్, నాయకులు కమ్మిలి రత్నకుమార్, జి.దత్తు, ఓడిగు దుర్గారావు, వర్మ, రాజేష్, గొర్రెల దుర్గాప్రసాద్, యు.స్వామి, పొన్నాడ గంగాధర్, పి.దుర్గారావు, ఎం.సూర్య ప్రకాష్, ఎం.కోటి తదితరులు పాల్గొన్నారు

ఠాగూర్ గ్రంథాలయంలో...

మహాత్మ జ్యోతీరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని ఠాగూర్ గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ టి.జమల పూర్ణమ్మ జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు



పూలే ఆశయాలను ఆచరిస్తున్న సీఎం జగన్

పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు



జ్యోతిరావుపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ఆచరిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. నాడు పూలే విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని, నేడు సీఎం వైఎస్ జగన్ అదే దారిలో నడుస్తూ విద్యారంగానికి పెద్ద పీట వేశారన్నారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నారన్నారు. విద్యను ప్రోత్సహించేందుకు అమ్మ ఒడి పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని భావించి ఆ దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ప్రభుత్వ బడులను కార్పొరేట్‌గా దీటుగా తీర్చిదిద్దారన్నారు.

లోకేష్ రాజకీయాల్లో కమెడియన్

రాజకీయాల్లో లోకేష్ పెద్ద కమెడియన్ అని వెలంపల్లి అన్నారు. చాలా రోజుల విరామం తర్వాత మళ్లీ కమెడియన్ యాత్ర ప్రారంభించారన్నారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను చంద్రబాబు కాపీ కొడుతున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు బాబును నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మళ్లీ ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్ సీఎం కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు యలకల చలపతిరావు, ఇర్ఫాన్, కోటిరెడ్డి, ఆంజనేయ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు మైలవరపు కృష్ణ , బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు దేరంగుల రమణ, మజ్జి శ్రీదేవి, సైకం సాయిబాబు, మంజు భార్గవి, భట్టిపాటి శివ, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్, తనుబుద్ధి చంద్రశేఖర్ రెడ్డి, కేసరి చిన్న సుబ్బారెడ్డి, కట్ట సత్తయ్య, జీఎంసీ బాషా, గోలగాని శ్రీనివాసరావు, యానస్, బెవర నాగేశ్వర రావు, పెద్ది రాజారావు, కొరగంజి భాను, పోలిమెట్ల శరత్ పాల్గొన్నారు.

నగరంలో జీఈఎఫ్ బృందం పర్యటన



జీఈఎఫ్ బృందంతో సమీక్షిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరంలో యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యునెడో) నిధులతో ఆధునీకరిస్తున్న ఎస్టీపీ(సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)లను పరిశీలించేందుకు గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ (జీఈఎఫ్) బృందం వచ్చింది. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జీఈఎఫ్ యునిడో ప్రతినిధులకు వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నగర పాలక సంస్థ మురుగునీటి శుద్ధికి తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ గురించి వివరించారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (యునెడో) సస్టైనబుల్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ అప్రోచ్ పైలెట్ ప్రాజెక్టు (ఎస్‌సీఐఏపీ)లో భాగంగా సుమారు రూ.12 కోట్లతో నగర పరిధిలో ఉన్న ఎస్టీపీలు, డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్లను అభివృద్ధిపరిచామని, పర్యావరణ హితమైన బయోగ్యాస్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేసి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు అనుగుణంగా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో, బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్ స్థాయిలను తగ్గించడంలో ఈ ప్రాజెక్ట్ ప్రభావాన్ని చూపుతుందని జీఈఎఫ్ బృందానికి వివరించారు. అనంతరం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో కొనసాగుతున్న, రానున్న ప్రాజెక్టుల గురించి విజయవాడ నగరపాలక సంస్థ రాజీవ్ గాంధీ పార్క్, ఈ3, తదితర ప్రాజెక్టులను ఈ బృందం పరిశీలించింది. నగరంలోని ఎస్టీపీలను సందర్శించింది. ఈ సమావేశంలో గ్లోబల్ ఎన్విరాన్మెంట్ ఫెసిలిటీ జీఈఎఫ్ సీనియర్ ఎవల్యూషన్ అధికారి నీరజ్ కుమార్ నెగి, ఇంటర్నేషనల్ ఎక్స్‌పర్ట్ ఆఫ్ పబ్లిక్ ప్రైవేట్ పార్టిసిపేషన్ ఎట్ ఇండిపెండెంట్ ఇవాల్యుయేషన్ ఆఫీస్ అధికారి అలెగ్జాండర్ ఫ్రాన్సిస్ బర్గర్, ఎస్‌సీఐఏపీ సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ నంద పాల్ సింగ్, అర్బన్ టెక్నాలజీ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ స్పెషలిస్ట్, (విజయవాడ, గుంటూరు) సిటీ కోఆర్డినేటర్, ఇండియా, వెంకట రమణారావు పెర్కారి, వీఎంసీ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

నాటక రంగానికి పూర్వవైభవం తేవాలి



విజయవాడకల్చరల్: తెలుగు నాటక రంగానికి పూర్వవైభవం తీసుకురావాలని కృష్ణాజిల్లా వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుమ్మడి విజయకుమార్ అన్నారు. గుమ్మడి జయరాజ్ కళాపీఠం ఆధ్వర్యంలో గుమ్మడి రత్నకిషోర్ ఆరవ వర్ధంతి సందర్భంగా గాంధీనగర్ కొత్తా పూర్ణానందం కళావేదికపై జరిగిన కార్యక్రమంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగాన్ని మలుపు తిప్పిన మహనీయుడు జయరాజ్ అని, ఆయన స్ఫూర్తితో కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. కళాపోషకుడు రాచూరి శివరావు మాట్లాడుతూ జయరాజ్ కళాపీఠం సేవలను అభినందించారు. గుమ్మడి జయరాజ్ కళాపీఠం ప్రధాన కార్యదర్శి గుమ్మడి అన్వేష్ సంస్థ లక్ష్యాలను వివరించారు. గుమ్మడి జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో చింతలపూడి నాగేశ్వరరావు, మోటా ఆంథోనిని నిర్వాహకులు సత్కరించారు. రాజరాజేశ్వరి నాట్యమండలి, గుమ్మడి జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో కణశ్రీ రచించిన బాలనాగమ్మ పద్యనాటకాన్ని ప్రదర్శించారు. కార్యవర్ధిరాజుగా నీలపూడి రంగారావు, బాలవర్ధిరాజుగా జీవన్‌కుమార్, బాలనాగమ్మగా విజయలక్ష్మి నటించారు.

సేవకులే కాదు పాలకులని నిరూపించిన సీఎం జగన్

నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): నాయీబ్రాహ్మణులంటే సమాజానికి సేవకులే కాదు పాలకులని నిరూపించేలా చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. అయోధ్యనగర్ నాయీ బ్రాహ్మణుల కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం నాయీబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులకు సమాజంలో గౌరవ ప్రతిష్టలు తెచ్చిన ఏకై క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని సమాజంలో నాయీ బ్రాహ్మణుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు చంద్రబాబు హయాంలో ఆయన దగ్గర సమస్యలు చెప్పుకుంటే.. తీర్చక పోగా నాయీబ్రాహ్మణులను తోకలు కత్తిరిస్తానంటూ అవమానించారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక దేవదాయ శాఖ పరిధిలోని ఆలయాల ట్రస్టు బోర్డు సభ్యుల నియామకాల్లో నాయీ బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి ఒకరికి తప్పనిసరిగా స్థానం కల్పించేలా గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్ తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే చెప్పారు. నాయీబ్రాహ్మణులను కించపరిచే పదాలను నిషేధిస్తూ.. అలా అవమానిస్తూ మాట్లాడిన వారిని జైలుకు పంపేలా జీఓ నంబర్ 50 జారీ చేశారన్నారు. అనేక వందల మంది నాయీబ్రాహ్మణులకు నామినేటెడ్ పదవులు ఇచ్చి, నవరత్నాల ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందించి వారి జీవితాలలో సీఎం వైఎస్ జగన్ వెలుగులు నింపారన్నారు. జగనన్న చేదోడు ద్వారా రాష్ట్రంలోని వృత్తిదారులైన నాయీబ్రాహ్మణులకు ఇప్పటికి నాలుగు సార్లు పదివేల చొప్పున 40 వేల రూపాయలు వారి అకౌంట్లలో జమ చేశారన్నారు. నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తోన్న సీఎం జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. అనంతరం సంఘ సభ్యులు మల్లాది విష్ణును ఘనంగా సత్కరించారు. ఎం.కనకారావు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్.గణపతిరావు, నాగేంద్రం, డి.రాము, బ్రహ్మేశ్వరరావు, జి.యలమందరావు పాల్గొన్నారు.

జగనన్న వెంటే జనమంతా

- ఎమ్మెల్యే మల్లాది విష్ణు
- 59వ డివిజన్ 243వ వార్డు సచివాలయం పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'



సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విష్ణు, ఎమ్మెల్సీ రుహుల్లా, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి చూపిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంటే రాష్ట్ర జనాభా అంతా నడుస్తారని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 59వ డివిజన్ 243వ వార్డు సచివాలయ పరిధిలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం సింగ్‌నగర్‌లోని గుజ్జుల సరళాదేవి కల్యాణమండపం వద్ద మంగళవారం జరిగింది. ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, కార్పొరేటర్ ఎండీ షాహీనా సుల్తానాలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సచివాలయ వార్డు పరిధిలో చేపట్టిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. మంచి జరిగిన ప్రతి కుటుంబం జగనన్నకు రానున్న ఎన్నికల్లో అండగా నిలబడాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది వైఎస్సార్ సీపీనే అని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎండీ హాఫీజుల్లా, నందెపు సురేష్, దేవిరెడ్డి రమేష్‌రెడ్డి, షేక్ అమిత్, షేక్ చింతా శ్రీను, కొండా జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 22, 23 తేదీల్లో భగవద్గీత కంఠస్థ పోటీలు



భగవద్గీత పోటీల పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీవీకే ప్రసాద్, నండూరి తాండవ కృష్ణ, బాల కోటేశ్వరరావు

విజయవాడ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో డిశంబరు 22, 23 తేదీల్లో భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఎన్టీఆర్ జిల్లా ప్రోగామ్ అసిస్టెంట్ సీవీకే ప్రసాద్ తెలిపారు. పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణమండపంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ప్రతి ఏడాది మార్గశిర శుద్ధ ఏకాదశి గీతా జయంతి సందర్భంగా భగవద్గీత పోటీలను నిర్వహిస్తామని, ఈ ఏడాది డిశంబరు 22, 23 తేదీల్లో సత్యనారాయణపురంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో 6 నుంచి 9 వ తరగతి విద్యార్థులకు కర్మ యోగం అధ్యాయంలో 1 నుంచి 30 శ్లోకాల వరకు కంఠస్థ పోటీలు, 23 వ తేదీ ఇదే వేదికమీద సంపూర్ణ భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను అతిథులు ఆవిష్కరించారు. సమావేశంలో టీటీడీ కల్యాణమండపం మేనేజర్ భాస్కరరెడ్డి, జిల్లా ధార్మిక కమిటీ సభ్యులు బి.వెంకట బాల కోటేశ్వరరావు, నండూరి తాండవ కృష్ణ, టీటీడీ వేద పండితులు మంగిపూడి వెంకట శాస్త్రి, శ్రీవారి సేవకులు విష్ణుభొట్ల లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. వివరాలకు సీవీకే ప్రసాద్ 703 2255 499 నంబరులో సంప్రదించాలని ప్రవేశ రుసుము లేదని ఉచితంగా పాల్గొనవచ్చని తెలిపారు.

ఆర్థిక స్వావలంబనకు సీఎం జగన్ కృషి

ఎమ్మెల్యే మల్లాది విష్ణు



స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే విష్ణు, డెప్యూటీ మేయర్ శ్రీశైలజ

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆర్థిక స్వావలంబన కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్ 240 వ వార్డు సచివాలయ పరిధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి ఆయన నందమూరి నగర్‌లోని 7, 8వ లైన్లలో పర్యటించి 152 గడపలను సందర్శించారు. అన్ని శాఖల అధికారులతో కలిసి వినతులు స్వీకరించి, ప్రజలు తెలిపిన పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి వై.వి.రావు ఎస్టేట్లో రూ.4.83 కోట్లతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలకల్లా పూర్తి వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు. ఈలోగా శివారు కాలనీలలోని చిట్టచివరి ఇంటి వరకు వాటర్ కనెక్షన్లను ఇవ్వాలని అధికారులకు సూచించారు. అనంతరం రూ.14.02 లక్షల నిధులతో పెనియేల్ చర్చి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు.

లోకేష్‌పై వ్యంగ్యాస్త్రాలు

టీడీపీ నాయకుడు నారా లోకేష్‌పై ఎమ్మెల్యే మల్లాది విష్ణు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. వైఎస్సార్‌సీపీ నాయకులకు భయం అంటే ఏంటో చూపిస్తానని గతంలో గన్నవరంలో ప్రగల్భాలు పలికి.. ఢిల్లీకి పారిపోయింది ఎవరో లోకేష్ సమాధానం చెప్పాలన్నారు. అమ్మఒడిని నెలకోసారి ఇస్తాననటం., మూడు 15 వేలు రూ.90 వేలు అని అనటంలోనే ఆయన విషయ పరిజ్ఞానం ఎటువంటిదో అర్థమైపోతోందన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్, నిమ్మగడ్డ రమేష్ వంటి వారు ఎంత మంది కలిసొచ్చినా సీఎం జగన్‌మోహన్ రెడ్డి బలమైన నాయకత్వాన్ని ఎదుర్కోలేరని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అవుతు శ్రీనివాస రెడ్డి, అఫ్రోజ్, నాగేశ్వరరావు, అంజిరెడ్డి, తోపుల వరలక్ష్మి, శోభన్, మహేశ్వరి, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.